గ్రేటర్‌లో కారుణ్య నియామకాలు చేపట్టాలి

గ్రేటర్ కార్పొరేషర్ కార్యాలయంలో ప్రత్యేక కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, జూలై 4: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని సర్కిల్‌లలో కారుణ్య నియామకాలు చేపట్టాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. గురువారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పారిశుధ్య కార్మికుల కుటుంబాల్లో కారుణ్య నియామకాలు చేపట్టాలని కార్పొరేటర్ కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ చెత్తను సకాలంలో తొలగించక పోవడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. కాలనీల్లో రోజు ఇండ్ల నుంచి చెత్తను స్వచ్ఛ ఆటోల ద్వారా సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, అదనపు కమిషనర్ వివికిరణ్, జాయింట్ కమిషనర్ సంధ్య, రాంకీ సీఎండి రఘు తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతాం..

బస్తీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, జూలై 4: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ బస్తీలో సమస్యలపై పర్యటించారు. ఎన్నో ఏండ్లుగా నెలకొన్న భూగర్భడ్రైనేజీ సమస్యను పరిష్కరించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా కాలనీలో సీసీ రోడ్డు వేయాలని బస్తీ వాసులు కార్పొరేటర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, ప్రవీణ్, దయాకర్‌రెడ్డి, నాగరాజ్, శ్రీనివాస్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన

సీవరేజీ లైన్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

రామంతాపూర్,జూలై 4: చిలుకానగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో గురువారం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, అధికారులతో కలిసి పర్యటించారు.నూతనంగా ఏర్పాటు చేసిన సీవరేజీ పైప్‌లైన్లు, పాడైపోయిన సీసీ రోడ్లను పరిశీలించారు. కొత్తగా వేయాల్సిన సీవరేజీ పైప్‌లైన్ల అధికారులకు చూపిస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు.సాంక్షన్ అయిన సీసీ రోడ్లను త్వరా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ నాయకులు కొండల్‌రెడ్డి, అశోక్‌చారి,శ్రీనివాస్,జగన్, బాలేందర్‌కుమార్, నర్సింగ్, అధికారులు నిఖిల్‌రెడ్డి,ఏఈ రాజ్‌కుమార్, సత్యనారాయణ,ఉపేందర్,కేదార్,బస్తీవాసులు అనంత్‌రెడ్డి,సంధ్యారాణి,విజయలక్ష్మి,రమ,లావణ్య, అండాలు,కళావతి, గౌస్యబేగం,ఐలమ్మ,సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నేరేడ్‌మెట్, జూలై 4: ఐక్య విద్యార్థి సంఘం ఇచ్చిన విద్యాసంస్థల బంద్‌ను పూర్తిస్థాయిలో విజయవంతం చేశామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రంగౌడ్ అన్నారు. గురువారం నేరేడ్‌మెట్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులతో బాయ్‌కాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24లక్షల మంది జీవితాలను రోడ్లపై వేసి నీట్ పరీక్షలు వెంటనే రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని, ఎన్‌టీఏ రద్దుచేసి పేపర్ లీక్‌కు సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రమ్ రజక, ప్రధాన కార్యదర్శి గౌతం ప్రజాపతి, యువజన నాయకుడు సుమన్‌గౌడ్, మధుసూదన్, రంజిత్, ధనుష్, అర్జున్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేట్ల వద్ద ఆర్‌యూబీలను నిర్మించాలి



సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, జూలై 4: రైల్వే గేట్ల వద్ద ఆర్‌యూబీలను నిర్మించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వెంకటేశ్ కోరారు. గురువారం సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో జనరల్ మేనేజర్‌ను కలిసి ఆనంద్‌బాగ్ వద్ద ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్‌తో పాటుగా నేరేడ్‌మెట్, గౌతంనగర్, వినాయక్‌నగర్‌లలోని రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ఆర్‌యూబీలను నిర్మించాలని కోరుతూ జనరల్ మేనేజర్‌కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మేడ్చల్ రూరల్, జూలై 4: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయ, సుతారిగూడ, అర్కల్‌గూడ గ్రామాల్లో బీజేపీ నాయకులు గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, హంసరాణి, సరస్వతి, రజిత, నాయకులు పాల్గొన్నారు.

బాలుడి చేత పనిచేయిస్తున్న యజమానిపై కేసు

ఘట్‌కేసర్,జూలై4: బాలుడి చేత పనిచేయిస్తున్న షాప్‌యజమానిపై ఘట్‌కేసర్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం. . శివారెడ్డిగూడలోని ఏవన్‌యూపీవీసీ విండోస్ షాప్‌లో 13 సంవత్సరాల వయస్సుగల మహ్మద్ అరిష్ పనిచేస్తున్నాడు.ఆపరేషన్ ముస్కాన్ బృందం సభ్యులు షాప్‌ను పరిశీలించగా బాలుడు పనిచేస్తున్నట్లు గుర్తించారు.బృందం సభ్యులు పద్మ,ఇన్‌చార్జి కొండల్ ఆధ్వర్యంలో షాప్‌లో పనిచేస్తున్న బాలుని విచారించి షాప్ యజమాని మహ్మద్ గుర్జాన్ పై చైల్డ్ లేబర్ చట్టం కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శామీర్‌పేట ప్రత్యేక అధికారిగా సైదులు

మండల ప్రత్యేక అధికారి సైదులును సన్మానిస్తున్న ఎంపీడీవో మమతాబాయి, అధికారులు

శామీర్‌పేట, జూలై 4: శామీర్‌పేట మండల ప్రత్యేక అధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సైదులు నియామకమయ్యారు. ఆయన గురవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మమతాబాయి, సూపరింటెండెంట్ సంపత్, సిబ్బంది స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి:ఎమ్మెల్యే

కాప్రా సర్కిల్ అధికారులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమీక్షా సమావేశం



కాప్రా సర్కిల్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, జూలై 4: అధికారులందరూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. గురువారం జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ కార్యాలయంలో అన్నివిభాగాల అధికారులు, కార్పొరేటర్లతోఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఆయా డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలు తెలుసుకొని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేయాలని ఎమ్మెల్యే కోరారు. పెండింగ్ పనులతో పాటు ప్రజలు కోరిన అభివృద్ధి పనులను త్వరగా చేపట్టి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. కాప్రాసర్కిల్‌లో పారిశుధ్యాన్ని మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఏఎంఒహెచ్ డాక్టర్ వెంకటరమణకు ఎమ్మెల్యే సూచించారు. కాప్రాలోఅన్ని కాలనీలను పరిశుభ్రంగా ఉంచేందుకు పర్యవేక్షకులు, సిబ్బంది మరింత శ్రద్ధవహించాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీకమిషనర్ పి.ముకుందరెడ్డి, కార్పొరేటర్లు శిరీషా సోమశేఖర్‌రెడ్డి, జె్రపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, శాంతి సాయిజెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్లు కొత్తరామారావు, జి.శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంఒహెచ్ డాక్టర్ వెంకటరమణ, ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఎలక్ట్రికల్, యూసీడీ, ఎంటమాలజీ విభాగాల అధికారులు,సిబ్బంది ఉన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి, అధికారులు

మేడ్చల్, జూలై 4: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అధికారులకు జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి సూచించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -10 సమన్వయ సమావేశం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భద్ర, భరోసా అధికారులతో పాటు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. 18 ఏండ్లలోపు బాల బాలికలు ఎక్కడైన పని చేస్తున్నట్లు కన్పిస్తే వెంటనే టోల్‌ఫ్రీ నెంబరు 1098 నంబరుకు కాల్ చేయాలన్నారు. అలాగే వెట్టిచాకిరీ, అక్రమ రవాణా, భిక్షాటన చేసే పిల్లల సమాచారాన్ని కూడా ఇవ్వాలన్నారు. ఇది 24 గంటలు పని చేస్తే అత్యవసర నెంబరు అని తెలిపారు. ఆపదలో ఉన్న బాలల రక్షణ, సంరక్షణ కోసం కూడా ఈ నంబరు ద్వారా సాయం పొందవచ్చని చెప్పారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా వీధి బాలలు, అనాథలు, నిరాశ్రయులైన బాలల వివరాలను నమోదు చేసి, తగిన సాయం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. తల్లిదండ్రులకు దూరమైన వారిని వారి చెంతకు చేర్చేందుకు కూడా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, సభ్యులు అర్చన, నాగజయశ్రీ, రామ్మోహన్, డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి, ఏహెచ్‌టీయూ సుభాష్ చంద్రబోస్, జీసీడీవ హేమలత, ఏఎల్‌వో యాదయ్య, బాల రక్షక్ భవన్ కో ఆర్డినేటర్ నాగమణి, సైబరాబాద్ ఏహెచ్‌టీయూ జాన్స్ బాబు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి డాక్టర్ ఇంతియాజ్ రహీం, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ కీర్తన, బచ్‌పన్ బచావో ఆందోళన్ వెంకటేశ్వర్లు, మాధవి, అధికారులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలో..పట్టుబడ్డ పాత నేరస్తుడు

నిందితుడు అరెస్ట్, 2 వాహనాలు సీజ్

మీడియా ఎదుట నిందితుడు ధర్మేందర్‌ను ప్రవేశపెట్టిన సీఐ శ్రీనాథ్ రెడ్డి, సిబ్బంది

శామీర్‌పేట, జూలై 4 : వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వాహనాన్ని దొంగతనం చేసి తప్పించుకున్న తిరుగుతున్న వ్యక్తుల్లో ఒకరు పట్టుబడ్డారు. ఘటనా స్థలం నుంచి ఇద్దరు పారిపోగా, మిగితా వారి ఆచూకీ లభించింది. సీఐ శ్రీనాథ్ కథనం ప్రకారం...పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌కు చెందిన గాబ్డికోట ధర్మేందర్, కరీంగనగర్‌కు చెందిన మనుపాటి శేఖర్, కరీంనగర్ జిల్లా పెద్దపల్లికి చెందిన నూకిని ప్రశాంత్, నూకిని గణేశ్, ఉండాటి మహేశ్, కరీంనగర్ జిల్లా చొప్పదండికి చెందిన మనుపాటి సంజీవ్‌లు జల్సాలకు అలవాటు పడటంతో సంపాదించిన సొమ్ము సరిపోలేదు. దీంతో ఆరుగురు ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు చేయాలని నిశ్చయించుకున్నారు. వాహనాల దొంగతనాలు చేయడం ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం శామీర్‌పేట పోలీసులు ఓఆర్ఆర్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిసుడగా ఒక బలెనో వాహనం, ఒక బులెరో వాహనం ఒక దాని వెనుక ఒకటి ఆగాయి. ముందున్న కారు పత్రాలను తనిఖీ చేస్తుండగా డ్రైవింగ్ సీట్‌లో ఉన్న వ్యక్తి గట్టిగా అరవడంతో బులెరో వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు వాహనాన్ని అక్కడే వదిలిపెట్టి పారిపోయారు. కారులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని, విచారిస్తే ఆరుగురు ముఠా తతంగం బయటపడింది.పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తిని ధర్మేందర్‌గా గుర్తించారు. మిగితా వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు ధర్మేందర్‌ను అరెస్ట్ చేయడంతో పాటు బులెరో, బలెనో వాహనాలను ఒక మొబైల్‌ను స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. గతంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో ఏడు, రాచకొండ కమిషనర్ పరిధిలోని హయత్‌నగర్ ఒక దొంగతనానికి సంబంధించిఈ ఆరుగురిపై కేసులు నమోదయ్యాయి.

పెంచిన పింఛన్లు ఎప్పుడిస్తరూ..?

జవహర్‌నగర్, జూలై 4: దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని, పెంచిన పింఛన్లు వెంటనే అమలు చేయాలని మేడ్చల్ జిల్లా వికలాంగుల హక్కుల సమితి అధ్యక్షుడు వినయ్ డిమాండ్ చేశారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ నుంచి దివ్యాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల సమితి అధ్యక్షుడు వినయ్ మాట్లాడుతూ దివ్యాగుల హక్కుల కోసం పోరాటం చేస్తానని, ప్రభుత్వం ఏర్పడి 7నెలలు గడుస్తున్న పింఛన్లు పెంచకపోవడం దుర్మర్గమని అన్నారు. మేడ్చల్ కలెక్టరేట్ వద్ద శుక్రవారం నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీను, కృష్ణనాయక్, రోజారాణి, సుగుణ, నర్సింహా, చంద్రయ్య, శ్రీశైలం, సావిత్రి, పవన్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు ఆపిన ప్రభుత్వం..నిలిచిన రోడ్డు పనులు

- అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యేతో కాంగ్రెస్ పార్టీ నాయకుల వాగ్వాదం
- ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు కారణం..
- స్థానికులకు న్యాయం చేస్తాం..

మౌలాలిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూలై 4: రోడ్డు నిర్మాణపనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో గతంలో నిలిచిపోయిన, ఇటీవల ప్రారంభమైన రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ మౌలాలిలోని మెయిన్ రోడ్డులో కొత్తగా రోడ్డు వేయడానికి ప్రభుత్వం గతంలో అనుమతి ఇచ్చిందని అన్నారు. దీంతో కాంట్రాక్టర్ రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డును తవ్వి మట్టి కుప్పలను రోడ్డు పక్కన పోశారని అన్నారు. అయితే ప్రభుత్వం నుంచి కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను చేయకుండా వదిలేశారని అన్నారు.సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు సైతం ఆ కుప్పలను తొలగించాల్సింది పోయి వారు కూడా పట్టించుకోలేదన్నారు. గత కొన్ని నెలలుగా రోడ్డు ను తవ్వడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేయడంలో తప్పులేదన్నారు. ఈక్రమంలో రోడ్డును పరిశీలించడానికి వచ్చిన ఎమ్మెల్యేతో స్థానిక కాంగ్రెస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈ మధురిమ, వాటర్ వర్క్స్ ఇంజినీర్ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఇంజినీర్ వెంకటేష్, అమినుద్దీన్, భాగ్యనందరావు, ఉస్మాన్, వంశీముదిరాజ్, మహేష్, సంతోష్‌నాయుడు, ఆదినారాయణ, విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, శైలేందర్, సంతోష్ గుప్త, పింటు, కాశీయాదవ్, ఇమ్రాన్, సిద్ధిఖ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

నేరేడ్‌మెట్ మల్కాజిగిరి నియోజకవర్గంలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు మేకల రాముయాదవ్ ఆధ్వర్యంలో భవానీనగర్‌లో నెలకొన్న డ్రైనేజీ, అంతర్గతరోడ్ల సమస్యలను పరిష్కరించి ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి నూతన డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, విద్యుత్ వంటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వీధి దీపాల నిర్వహణను మెరుగుపర్చడంతో పాటు పారిశుధ్య పనులను వేగవంతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులుఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవానీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన శ్రేణులు

పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకుడు,కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యనాయకులు గురువారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను వారి నివాసంలో కలిశారు. రాష్ట్ర సాధనలో భాగంగా నిర్వహించిన పల్లెబాటలో అన్నోజిగూడలో టీఆర్ఎస్ జెండా ఎగురవేసిన ఫొటోను సాయిరెడ్డి కేసీఆర్‌కు అందించారు. -ఘట్‌కేసర్,జూలై3

సిబ్బందికి ఎంపీపీ సన్మానం

ఘట్‌కేసర్,జూలై4: ఎంపీపీగా ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ సిబ్బందిని శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి,ఏఈ వెంకట్‌రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ కుమార్,సిబ్బంది మహ్మద్ శరీఫ్, రాములమ్మ,కుమార్,లక్ష్మి, ఉమ,సత్యవతి,మధు,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడికి ఘన నివాళి

ఘట్‌కేసర్,జూలై2: వివేకానందుని వర్ధంతి సందర్భంగా గురువారం అవుశాపూర్ లోనివివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డినివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నరేశ్,తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య తెగువ.. యువతకు ఆదర్శం

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ చౌరస్తాలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

జవహర్‌నగర్, జూలై 4: దొడ్డి కొమురయ్య తెగువ యువతకు ఆదర్శమని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొమురయ్య తెగువ మరువలేనిదని కేవైపీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంగ యాకయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని కేవైపీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంగ యాకయ్య ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్మికనగర్‌లో గురువారం కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. అనంతరం దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మహేందర్, శ్రీను, రాజు, కమలాకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

- మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ జైపాల్‌రెడ్డి, నాయకులు మహేందర్, సత్యనారాయణ, సురేందర్, బాలమల్లేష్, యాదగిరి పాల్గొన్నారు.
- మేడ్చల్: మేడ్చల్ పట్టణంలో జిల్లా సంఘం నాయకుడు, కౌన్సిలర్ కౌడె మహేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రమేశ్, కౌన్సిలర్లు స్వామి యాదవ్, మహశ్, శివకుమార్ యాదవ్, నాయకులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘననివాళి

దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కేవైపీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంగ యాకయ్య

మేడ్చల్‌లో కొమురయ్యకు నివాళులర్పిస్తున్న నాయకులు

- నాగారం మున్సిపాలిటీలో కురమ సంఘం ఆధ్వర్యంలో కొమురయ్యకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, ఎస్సై నాగరాజు రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, మమతాకృష్ణారెడ్డి, లావణ్యశ్రీనివాస్, సుమిత్రసురేశ్, జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు సురేశ్, నాయకులు సాయినాథ్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, జంగారెడ్డి, రాహుల్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్, జూలై 4: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో రూ.25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దీపికా రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేశామన్నారు. ప్రతి వార్డులో సీసీ, బీటీ రోడ్లను నిర్మించి, రవాణా సౌకర్యాలు మెరుగుపర్చామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, కాలనీవాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి

మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నేరేడ్‌మెట్, జూలై 4: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బండి పద్మ డిమాండ్‌చేశారు. రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆదేశాల మేరకు గురువారం మల్కాజిగిరి తహసీల్దార్ సీతారాంకు బీజేపీ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం 8నెలలు అవుతున్నా మహలక్ష్మి పథకం రూ.2500 ఇవ్వడం లేదని,పింఛన్లు ఇంతవరకు రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, కార్యకర్తలు సుధర్శిని, అలివేలు, పంకజ్, వెంకటేష్, ఉదయ్, ప్రసన్న, దుర్గ, పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న కళా సిల్క్ వస్త్ర ప్రదర్శన

చేనేత కళాకారులను ప్రోత్సాహించే లక్ష్యంతో హబ్సిగూడలోని ఐఐసిటీ స్టాఫ్ క్లబ్‌లో చేనేత హస్తకళల వస్తువుల ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు కళాసిల్క్ సొసైటీ ప్రతినిధి వికాస్ జెన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే పోచంపల్లి చీరలు, బెడ్‌షీట్స్, వెస్ట్ బెంగాల్ జాంధాన్ని శారీస్, రాజస్థానీ కోటా శారీస్, మంగళగిరి, ఉప్పాడ, చీరాల, వెంకటగిరి, ధర్మవరం, శారీస్ కలంకారి చేనేత డ్రెస్ మెటీరియల్, లక్కో చికెన్ వర్క్ కుర్తిస్, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, తిరొక్క వస్త్రాలు యువతకు నచ్చే విధంగా వస్త్ర ప్రదర్శనలు అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శన ఈనెల 22 వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు వస్త్ర ప్రదర్శన అందుబాటులో ఉంటుందని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. - అడ్డగుట్ట, జూలై 4 :

PUBLIC NOTICE

The general public are hereby informed that my client SRI. CHUNDURU VENKATESHWARLU, S/o. YADAGIRI and Other's, aged about 43 years, Occupation: Business, R/o. 11-6/177/A, Flat No.101, Padma Yukta Residency, Cherukuthota Colony, Saroornagar, Ranga Reddy District, has entered into Agreement of sale to purchase the property mentioned in the schedule hereto, from
1. Dr. Y. Sanjay Rao S/o. Y. Muralidhar Rao, Aged 53 Years, Occ: Doctor,
2. Sri Y. Ajay Rao, S/o. Y. Muralidhar Rao, aged 58 years, Occ: Business, Plot bearing no's. 21,22, 28 & 29 to the extent of 1600 Sq.Yards in Survey No.243 Part, situated at Uppal Bagayath Village, Uppal Mandal and Municipality, Ranga Reddy District, (Present) Medchal - Malkajgiri District. Telangana state. It is to inform that my client has already paid substantial part sale consideration to the absolute owner.

That if any legal heirs, successors, executors, administrator, assignees and any other persons having interest or objections for the said sale in respect of the above said Open land, Plot bearing no's. 21, 22, 28 & 29, to the extent of 1600 Sq .Yards in Survey No.243 Part, situated at Uppal Bagayath Village, Uppal Mandal and Municipality, Ranga Reddy District, (Present) Medchal - Malkajgiri District. Telangana state, Its open invitation to send their objections and claims in writing along with relevant documents duly attested by party or notary advocate within (15) days from the date of this notice to the undersigned, otherwise the sale transaction will be completed, without anyreference to such claim and the same, if any, shall be considered as waived and abandoned.

Sd/- **SILVERI SRISHAILAM,** Advcate. H.No 6-1-69/6, SR Apartment, Saifabad, Hyderabad- 500004,Cell: 9700775599